సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి పద్మారావుగౌడ్‌కు మద్దతుగా గాంధీనగర్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు ముఠా నరేశ్, వనజ తదితరులు.

- చిక్కడపల్లి

నల్లకుంట డివిజన్‌లోని తిలక్‌నగర్ బ్రిడ్జి సమీపంలో అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ఆధ్వర్యంలో తలపెట్టిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రోడ్ షోకు కాచిగూడ డివిజన్ కార్యాలయం నుంచి 15 వందల మంది బీఆర్ఎస్ కార్యకర్తలు ర్యాలీగా బయలుదేరారు.

- కాచిగూడ

హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి చేసిన బీఆర్ఎస్‌కు ఓటు వేసి ఆదరించాలని ఓటర్లను జియాగూడ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు నరహరిచారి అభ్యర్థించారు. హైదరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్‌యాదవ్ తరపున జియాగూడ దుర్గానగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు యాద శ్రీనివాస్ గుప్త, కిశోర్, దేవేందర్, అనిత, సంగీత, అరుణ, నర్సింగ్ రావు, హేమంత్, జగ్గుయాదవ్, క్రిష్ణాదాస్ పాల్గొన్నారు.

- సుల్తాన్‌బజార్

గులాబీ జెండానే శ్రీరామరక్ష..

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు

అంబర్‌పేట్, మే 7: తెలంగాణ కోసం పేగులు తెగేదాకా కొట్లాడే బీఆర్ఎస్ ఒక దిక్కు.. కుర్‌కురే బీజేపీ .. కిరికిరి కాంగ్రెస్ ఒకదిక్కు ఉన్నాయి. ఆ రెండు పార్టీలకు ఓటుతో బుద్ధి చెప్పండని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ప్రజలకు పిలుపు నిచ్చారు.. జూన్ 2 తర్వాత బీజేపోళ్లు హైదరాబాద్‌ను కేంద్రపాలిత ప్రాంతం చేస్తారు. అందుకే ఢిల్లీని చేసినట్లు హైదరాబాద్‌ను కేంద్రపాలిత ప్రాంతం చేయాలని చూస్తున్నారన్నారని.. దానిని అడ్డుకోవాలంటే బీఆర్ఎస్ పార్లమెంట్‌లో ఉండాలన్నారు. ఇవి ప్రధాని ఎన్నికలు కాదా.. బీఆర్ఎస్ గెలుసుడు ఏమి అవసరమని కొందరంటున్నారు. గతంలో ఇట్లానే మాట్లాడారు.. కానీ ఐదుగురు ఎంపీలతో కేసీఆర్ తెలంగాణ తెచ్చారు. తెలంగాణకు గులాబీ జెండానే శ్రీరామరక్ష అని పేర్కొన్నారు. ఐదేళ్లలో కిషన్‌రెడ్డి అంబర్‌పేట్‌కు ఒక్క రూపాయి తెచ్చిండా.. గుడి కట్టిండా.. బడి కట్టిండా.. ఎందుకు ఓటు వేయాలని ప్రశ్నించారు. ఈ సారి బీజేపీ 400 సీట్లు అంటుంది.. మళ్లీ బీజేపీకి ఓటేస్తే పెట్రోల్.. డీజిల్ రూ.400 అయితది.. గ్యాస్ రూ.5 వేలు చేస్తారన్నారు. మీకు ఓటు ఎందుకు వేయాలంటే మేము గుడి కట్టామని అంటున్నారు.. కేసీఆర్‌గారు యాదాద్రి కట్టలేదా.. అని ప్రశ్నించారు. కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి పద్మారావు గౌడ్, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, కార్పొరేటర్లు దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్, బి.పద్మా వెంకట్‌రెడ్డి, ఇ.విజయ్‌కుమార్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ కే పద్మావతి, డీపీ రెడ్డి పాల్గొన్నారు. మంగళవారం వర్షం కురవడంతో వర్షంలో తడుస్తూ ఐదు గంటల పాటు ప్రజలు నిలుచుని సభలో పాల్గొనడం విశేషం.

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు, సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి పద్మారావు గౌడ్‌తో కలిసి రోడ్‌షోలో మాట్లాడుతున్న అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు రోడ్‌షోలో జనసందోహం

పజ్జన్న గెలుపు ఖాయం



భోలక్‌పూర్‌లో కరపత్రాలను పంపిణీ చేస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

కవాడిగూడ, మే 7: ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ మంగళవారం సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి తీగుళ్ల పద్మారావుగౌడ్‌కు మద్దతుగా బీఆర్ఎస్ భోలక్‌పూర్ డివిజన్ అధ్యక్షుడు వై. శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో భోలక్‌పూర్‌లోని ఏ-1 హోటల్, మహ్మద్‌నగర్, బడీ మసీదు, సెంట్రల్ బస్తీ, బీర్‌బన్ గల్లీ, పర్వాన్ హోటల్ బస్తీలలో పాదయాత్ర నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలులో విఫలమైందని, కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేర న్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు ముఠా జయసింహ, నాయకులు బింగి నవీన్, ఎ. శంకర్‌గౌడ్, మాజీ అధ్యక్షుడు మహ్మద్ అలీ, షరీఫొద్దీన్, రహీం, మక్బూల్, ఉమాకాంత్ ముదిరాజ్, పబ్బ కృష్ణ, వంగల నర్సింగ్ రావు, జహీరొద్దీన్ సమర్, కల్యాణ్, ప్రవీణ్, కేఎం సాయికిరణ్. సుమన్, భీంరావ్, హర్షవర్ధన్‌రావు పాల్గొన్నారు.

సికింద్రాబాద్ ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి టి. పద్మారావుగౌడ్ గెలుపు ఖాయమని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. మంగళవారం పద్మారావుగౌడ్‌కు మద్దతుగా బాగ్‌అంబర్‌పేట డివిజన్‌లోని నందనవనం, శారదానగర్, సాయిబాబానగర్, సంజయ్‌నగర్ ప్రాంతాల్లో డివిజన్ కార్పొరేటర్ బి. పద్మావెంకటరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు సీహెచ్. చంద్రమోహన్‌తో కలిసి ఇంటింటికీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు మిర్యాల రవీందర్, వెంకటరమణరాజు, కోట్ల రామకృష్ణ, భారతిరెడ్డి, సంజయ్ పాల్గొన్నారు.

- అంబర్‌పేట



రోడ్‌షోలో పాల్గొన్న సికింద్రాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి తీగుళ్ల పద్మారావుగౌడ్

తెలంగాణ తెచ్చిన ఘనత బీఆర్ఎస్‌దే

ఆసిఫ్‌నగర్ రోడ్‌షోలో సికింద్రాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి తీగుళ్ల పద్మారావుగౌడ్

అబిడ్స్ / మెహిదీపట్నం, మే 7 : తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చి పథకాలను అందించిన ఘనత గత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేఅని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని సికింద్రాబాద్ లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థి తీగుళ్ల పద్మారావు అన్నారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా నాంపల్లి నియోజకవర్గం ఆసిఫ్‌నగర్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్ రోడ్‌షోను నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎంఎస్. ప్రభాకర్‌రావు, నాంపల్లి నియోజకవర్గం ఇన్‌చార్జి సీహెచ్.ఆనంద్‌కుమార్ గౌడ్, నాయకులు పెద్ద ఎత్తున ఈ రోడ్‌షోలో పాల్గొన్నారు. ఆసిఫ్‌నగర్‌లో జరిగిన రోడ్‌షోలో ప్రజలు తీగుళ్ల పద్మారావుకు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. ప్రచారంలో డివిజన్ అధ్యక్షుడు చెన్నబత్తి లక్ష్మీనారాయణ, నాయకులు ప్రదీప్‌కుమార్ అగర్వాల్, సంజయ్, అబ్దుల్ కలీం, యూసుఫ్, వాల్మీకి, మెట్టు నట్‌రాజ్ పాల్గొన్నారు.

● రాష్ట్ర అభ్యున్నతికి పాటు పడిన మహా నాయకుడు కేసీఆర్ అని ఎమ్మెల్సీ ప్రభాకర్‌రావు, నాంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి సీహెచ్ ఆనంద్‌కుమార్ గౌడ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి టి. పద్మారావుగౌడ్‌కు మద్దతుగా ప్రచారాన్ని నిర్వహించారు.

నాంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి సీహెచ్ ఆనంద్‌కుమార్ గౌడ్‌తో కలిసి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్సీ ప్రభాకర్‌రావు, బీఆర్ఎస్ నాయకులు

ఉర్దూ కరపత్రం ఆవిష్కరణ..

కవాడిగూడ, మే 7: పద్మారావుగౌడ్ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని బీఆర్ఎస్ నాయకుడు ముఠా జయసింహ అన్నారు. మంగళవారం ముషీరాబాద్‌లోని ఆర్యవైశ్య భవన్‌లో భోలక్‌పూర్ డివిజన్ అధ్యక్షుడు వై. శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో పద్మారావుగౌడ్ కు మద్దతుగా బీఆర్ఎస్ నాయకుడు జహీరొద్దీన్ సమర్ రూపొందించిన ఉర్దూ కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ భోలక్‌పూర్ డివిజన్ ఎన్నికల ఇన్‌చార్జులు రాజాదీన్‌దయాల్‌రెడ్డి, సయ్యద్ అస్లాం, రెబ్బ రామారావు, జునేద్ బాగ్దాది, షరీఫొద్దీన్, బింగి నవీన్‌కుమార్, ఎ. శంకర్‌గౌడ్ పాల్గొన్నారు.

సికింద్రాబాద్ లోక్‌సభ అభ్యర్థి టి. పద్మారావుగౌడ్‌కు మద్దతుగా బాగ్‌అంబర్‌పేట డివిజన్ బీఆర్ఎస్ శ్రేణులు మంగళవారం ఇంటింటికీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ నాయకులు టి. రమేశ్, బుచ్చిరెడ్డి, బంగారు శ్రీనివాస్, పి. చంద్రశేఖర్ గౌడ్, నరహరి ప్రతి ఇంటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.

- అంబర్‌పేట

బీజేపీ చేసిందేమీ లేదు..

సీతారాంబాగ్‌లో సికింద్రాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్, టీపీసీసీ సీనియర్ నాయకుడు మహ్మద్ ఫెరోజ్‌ఖాన్‌లతో కలిసి ప్రచారం చేస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

అబిడ్స్, మే 7: సికింద్రాబాద్ పార్లమెంట్‌కు బీజేపీ ఎలాంటి అభివృద్ధిని చేపట్టలేదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆరోపించారు. ప్రజల సహకారంతో కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ విజయం సాధించి కేంద్రంలో మంత్రి కావడం ఖాయమన్నారు. ప్రచారంలో భాగంగా నాంపల్లి నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాం తాల్లో ఆయన సికింద్రాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి దానం నాగేందర్, టీపీసీసీ సీనియర్ నాయకుడు ఫెరోజ్‌ఖాన్‌తో కలిసి ప్రచారం చేశారు. అభ్యర్థి దానం నాగేందర్ మాట్లాడుతూ.. ఇరవై ఏండ్ల క్రితం నాంపల్లి నియోజకవర్గం ప్రజలు తనను ఆదరించి మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నుకున్నారని, సికింద్రాబాద్ పార్లమెంట్ నుంచి ఎంపీ అభ్యర్థిగా ఆదరించి గెలిపిస్తే వాడవాడలా అభివృద్ధి పనులను చేపడ్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మత్స్యకార పారిశ్రామిక సహకార సం ఘాల సమాఖ్య చైర్మన్ మెట్టు సాయికుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏ నుగుల వినోద్‌కుమార్, ఫరీద్, ఎ. శ్యా మల, కొండా, వెంకటేశ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ రవీందర్, నారాయణ, యా దగిరి, జమన్‌జ్యోతి సత్యనారాయణ, మ హమూద్ ఫైటర్, బాలరాజ్ పాల్గొన్నారు.

హైదరాబాద్‌ను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతా

ప్రజల సహకారంతో హైదరాబాద్ నుంచి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా విజయం సాధించి నియోజకవర్గాన్ని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతానని గడ్డం శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. గోషామహల్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రచారాన్ని చేపట్టారు. ఎన్నికల్లో చేసిన వాగ్దానాలను అమలు చేయని కాంగ్రెస్, పాతనగరంలో నలభై ఏండ్లుగా ప్రాతినిధ్యం వహిస్తూ అభివృద్ధి చేయని మజ్లిస్‌ను చిత్తుగా ఓడించాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ అభివృద్ధికి టు పడిందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రమేశ్‌గుప్తా, దత్తు పాల్గొన్నారు.

- అబిడ్స్

హైదరాబాద్ అభివృద్ధి బహుజన్ సమాజ్ పార్టీతోనే సాధ్యమవుతుందని ఆ పార్టీ హైదరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సుప్రీం కోర్టు న్యాయవాది కేఎస్ కృష్ణ అన్నారు. మంగళవారం హైదరాబాద్ పార్లమెంట్ పరిధిలో ఎన్నికల కార్యాలయాలను ఆయన బీఎస్‌పీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దయానంద్‌తో కలిసి ప్రారంభించి బైక్ ర్యాలీ నిర్వహించారు.

- సుల్తాన్‌బజార్

సమస్యల పరిష్కారానికి కృషి

జీహెచ్ఎంసీ ఉద్యోగులు, కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మున్సిపల్ సహకార్ మజ్దూర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదిల్ షరీఫ్ అన్నారు. జీహెచ్ఎంసీ ఉద్యోగులు, కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్సిపల్ సహకార్ మజ్దూర్ యూనియన్, ఐఎన్‌టీయూసీ జీహెచ్ఎంసీ ఉద్యోగులకు అండగా నిలుస్తుందన్నారు. గడ్డం జగదీశ్, ఎ. రాజు, రఫీ, జహీరుద్దీన్, అశోక్, బి.పరశురాం పాల్గొన్నారు.

- అబిడ్స్

యువకుడి ఆత్మహత్య

కాచిగూడ, మే 7: ఎంఎంటీఎస్ కిందపడి ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప, హెడ్ కానిస్టేబుల్ సమ్మయ్య కథనం ప్రకారం.. సైదాబాద్‌కు చెందిన ప్రశాంత్ (24)ప్రైవేట్ ఉద్యోగి. యాకుత్‌పుర – ఉప్పుగూడ రైల్వేస్టేషన్ల మధ్య ఎంఎంటీఎస్ రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతికి కారణాలు తెలియ రాలేదు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. కేసు దర్యాప్తులో ఉన్నదని సమ్మయ్య తెలిపారు.

బస్సు ఢీకొని.. గుర్తు తెలియని వ్యక్తి మృతి

మెహిదీపట్నం, మే 7 : రోడ్డు దాటుతున్న వ్యక్తిని బస్సు ఢీ కొట్టడంతో మృతి చెందాడు. ఈ ఘటన లంగర్‌హౌస్ పరిధిలో మంగళవారం వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన ప్రకారం.. నానల్‌నగర్ నుంచి టోలిచౌకి వెళ్లే రోడ్డులో షాగౌస్ హోటల్ సమీపంలో ఓ గుర్తు తెలియని వ్యక్తి రోడ్డు దాటుతుండగా జేబీఐటీ ఇంజినీరింగ్ కాలేజీబస్సు ఢీ కొట్టింది. వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. వివరాలకు 87126 60426లో సంప్రదించాలని కోరారు.

వ్యక్తి మృతదేహం లభ్యం

సుల్తాన్‌బజార్, మే 7 : వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన బేగంబజార్ పరిధిలో మంగళవారం జరిగింది. ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్ తెలిపిన ప్రకారం.. గాంధీ భవన్ మెట్రోస్టేషన్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి (40) మృతదేహం పడి ఉందని స్థానికుల సమాచారం మేరకు పోలీసులు పంచనామా నిర్వహించి మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీలో భద్రపరిచారని ఇన్‌స్పెక్టర్ తెలిపారు. వివరాలకు 8712661245లో సంప్రదించాలని అన్నారు.

సస్పెన్షన్‌ను ఎత్తివేయాలి

సుల్తాన్‌బజార్, మే 7 : కోరుట్ల ప్రభుత్వ దవాఖానలో డాక్టర్‌పై దాడి చేయడాన్ని తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం ఖండించింది. మంగళవారం కోఠి డీఎంఈ ఆవరణలో టీజీడీఏ ఆధ్వర్యంలో తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్‌కుమార్‌ను కలిసి డాక్టర్‌పై పెట్టిన సస్పెన్షన్‌ను ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు. డీఎంఈ ఆవరణలో టీజీడీఏ ప్రతినిధులు డాక్టర్ పల్లం ప్రవీణ్, డాక్టర్ బొంగు రమేశ్, డాక్టర్ అజ్మీరా రంగా, డాక్టర్ లాలూ ప్రసాద్ రాథోడ్, డాక్టర్ నరహరి, టీవీవీపీ హైదరాబాద్ యూనిట్ అధ్యక్షుడు డాక్టర్ సంతోష్, కార్యదర్శి డాక్టర్ రవూఫ్ మాట్లాడుతూ..24 గంటల్లోగా డాక్టర్ శ్రావణ్‌పై వేసిన సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని లేని పక్షంతో సేవలు నిలిపివేస్తామన్నారు.

PUBLIC NOTICE

Loss of original Sale Deed document

General Public hereby call upon you that my client MATTA ANAND KUMAR SWAMY (aadhar no. 5748 1447 2022) S/o MATTA RAJ KUMAR SWAMY R/o H.No. 4-6-143/1, Moti Market, Chappal bazar, Hyderabad has lost/misplaced his original sale deed doct. No. 2248/2021 regd. at Joint Sub registrar 1 RO Hyderabad, while shifting house from H.no. 3-1-68/A Moti Market, Hyd to 4-6-143/1, Moti market, Isamiya Bazar, Hyd and the schedule of property house bearing municipal no. 3-1-68/A (corresponding to part of H.no.3-1-68), admeasuring 25.8 Sq.yds or 21.57Sq.mtrs, situated at Jamal Basti, Moti Market, Hyd. if anybody have trace out it or/found/ kept with you of the original Sale Deed doct of my client, please inform over Telephone or send it to the below said address.

Place: Hyderabad.
Date: 04-05-2024

Sd/- **P.S.NAGESH**
M. RAJITHA
Advocates
H.No.3-5-385, Flat No.G-I, Omsree RK Enclave, Vittalwadi, Narayanaguda, Hyderabad-29.
Cell: 8143575431,9885317896

PUBLIC NOTICE

The general public is hereby informed that my client 1. Mr. Suresh Kumar Jain S/o. Mr. Laxmi Chand Jain & 2. Mr. Rishabh Kumar Jain S/o. Mr. Suresh Kumar Jain are intending to purchase the below mentioned property from Mr. A. Subhananda Rao S/o. Late. A. Veera Raghavaiah. The vendor of my client informed that he has lost the original sale deed bearing doc. No. 1873/2000 dated 26.06.2000 pertaining to the schedule property. In case any person/s are having any right, title, claim, interest or objection may approach the office of the undersigned within 7 days from the date of this notice along with documentary proof. In case no objection/s are received, my client will proceed further in the matter and complete the Registration. Thereafter, no claims or objections will be entertained and deemed as waived.

Schedule of Property

All that the Flat bearing No. 104 Ground Floor with a built up area of 1370.0 Sq.ft (including common areas and car parking) along with 45.64 Sq. Yards or 37.62 Sq. Mtrs out of the total extent of 1552.03 Sq. yards of "Soundarya Residency" bearing Municipal House Nos. 3-6-602/BC,D 3-6-607 3-6-608, 3-6-609 & 3-6-609/A, situated at Street No. 8 Himayath Nagar Hyderabad and bounded by:- North: Open to sky, South: Open to sky, East: Staircase, lift and Flat No. 105, West: Flat No. 103.

Sd/- **K.RAJA GOPAL REDDY**
& Associate Advocates
Flat No. 105, Sai Swaroop Apartments, Lane beside to Hotel Central Park Hyderaguda, Hyderabad -29.
Ph: 040-23210728, 9866313940

మాధవీలతకు మద్దతుగా..

పార్లమెంట్ ఎన్నికల్లోబీజేపీకి లభించే నాలుగు వందల పార్లమెంట్ స్థానాలలో హైదరాబాద్ ఉండాలని రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ ప్రజలను కోరారు. హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి మాధవీలతకు మద్దతుగా ఆయన బేగంబజార్ ఛత్రి చౌరస్తా నుంచి ఓపెన్ టాప్ జీపులో రోడ్‌షో నిర్వహించారు. అనంతరం బర్తన్‌బజార్ చౌరస్తాలో మాట్లాడుతూ.. గోషామహల్ నియోజకవర్గం నుంచి వంద శాతం పోలింగ్ జరిగేలా చూసి మాధవీలతను గెలిపించాలని కోరారు.

కార్యక్రమంలో గోల్కొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడు వి. పాండుయాదవ్, బీజేపీ శాసనసభా పక్ష నాయకులు జి. శంకర్‌యాదవ్, గోషామహల్ నియోజకవర్గం బీజేపీ కన్వీనర్ ఎం. కృష్ణ, గోషామహల్ కార్పొరేటర్ లాల్ సింగ్, అవినాష్ దేవ్డా, రామకృష్ణ పాల్గొన్నారు.

- అబిడ్స్

ఎంఐఎం ఎన్నికల ప్రచారం

కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ మంగళవారం గోల్కొండ, టోలిచౌకి, నానల్‌నగర్ డివిజన్లలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. లంగర్‌హౌస్ ప్రచారంలో భాగంగా పతంగ్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఎంఐఎం హైదరాబాద్ ఎంపీగా అసదుద్దీన్ ఒవైసీని గెలిపించాలని ప్రజలను కోరారు. కార్పొరేటర్ ఎండీ.నసీరుద్దీన్ పాల్గొన్నారు.

- మెహిదీపట్నం

ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలి

ఓటు హక్కును వినియోగించుకొని, అవినీతి రహిత పరిపాలన తీసుకురావాలని జన సేవా సంఘ్ సామాజిక సంస్థ ప్రతినిధులు చెప్పారు. మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశంలో సంఘ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.పి. సింగ్ , జనరల్ సెక్రటరీ రాజీవ్‌రంజన్ చౌబే, ట్రెజరరీ బినీత్‌కుమార్‌సింగ్, వైస్ ప్రెసిడెంట్ గోవింద్ సింగ్ మాట్లాడుతూ.. 13న జరిగే లోక్‌సభ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలని అవగాహన కల్పిస్తున్నామన్నారు.

- రవీంద్రభారతి